# చితికిన బతుకులు

-దేవి యాదగిరి

"శబరి గిరీశా అయ్యప్పా
కరిమళ వాసా అయ్యప్పా"

ఆ ఊరికి తూర్పు దిక్కున గల బోడగుట్టపై ఇటీవల నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయ మండపంలో సుమారు ఇరువది మంది స్వాములు గొంతెత్తి పాడుతున్నారు. తరచుగా "స్వామియే శరణమయ్యప్పా; స్వామియే శరణమయ్యప్పా" అంటూ ఉచ్ఛస్వరంతో నినదిస్తున్నారు.

గర్భగుడిలో మూలవిరాట్టు ముందు అఖండజ్యోతి వెలుగులు విరజిమ్ముతోంది. గుబాళిస్తున్న అగరుబత్తీల ధూపం పరిసరాలను సాంబ్రాణి సువాసనలతో ముంచెత్తుతోంది.

స్వాముల బృందంలో ఆ గ్రామాధికారి నరేశ్‌రావు స్వామి, రంపపు మిల్లు యజమాని నర్సింహారెడ్డి స్వామి, ప్రైవేటు కళాశాల యజమాని శశిశేఖర్‌స్వామి గురుస్వాముల్లా వెలిగిపోతున్నారు.

నరేశ్‌రావు స్వామి వందల ఎకరాల మిట్ట మాగాణం భూములు, మామిడి, నిమ్మ, బత్తాయి తోటలతో, వరి, మొక్కజొన్న వగైరా పంటలతో తులతూగుతూ ధాన్యలక్ష్మిని సాక్షాత్కరింపజేస్తాయి.

ఊరి నడిబొడ్డున ఇంద్రభవనము. దాని చుట్టూ రెండు మూడెకరాల పెరడు. పెరడు చుట్టూ నిలువెత్తు ప్రహరీ. ఉత్తరం దిక్కు పెద్ద ఉక్కుగేటు.

భార్యాబిడ్డల నివాసం కొరకు పట్నంలో లంకంత ఇల్లు. అక్కడ వాళ్ళ కొరకు, ఇక్కడ తన కొరకు రెండు ఎ/సి క్వాలిస్‌లు సదా సిద్ధంగా ఉంటాయి. బ్యాంక్ బ్యాలెన్స్ లక్షల్లో ఉంటుంది. లాకర్లలో ఎన్ని బంగారు కడ్డీలు, నోట్ల కట్టలు మూలుగుతాయో తనకే తెలియదు కాగితాలు పరిశీలిస్తే తప్ప.

నర్సింహారెడ్డి స్వామికి గ్రామ పొలిమేరలో విశాలమైన రంపపు మిల్లు. దాని నిండుగా టేకు దుంగలు. ఇరువది నాలుగ్గంటలు రంపం ఆడుతూనే ఉంటుంది. పగలు పర్మిటెడ్, రాత్రి దొంగ కర్ర దాని కోరల రాపిడికి బలి అవుతూనే ఉంటుంది. రమారమి పదిమంది నిపుణులైన కార్మికులు చెమటోడుస్తూ నిర్విరామంగా శ్రమిస్తూనే ఉంటారు. వేలల్లో ఉండే దినసరి ఆదాయంలో సగానికి పైగా జీరో వ్యవహారమే. ఫారెస్టు అధికార్లకు ప్రతి సాయంకాలం అదొక బార్ అండ్ రెస్టారెంట్.

ఊరిలో మెయిన్ రోడ్డుపై రెండతస్తుల జంట బిల్డింగులే కాక ఆ గ్రామ రెవెన్యూ నక్షాలో అతని పేరు మొదటి పది ప్రాధాన్యాలలోపే దర్శనమిస్తుంది. పట్నంలో సొంత అపార్టుమెంటు. తాళికట్టిన అర్ధాంగినైనా విడిచి ఉండగలడేమో కాని శ్వేతాశ్వం లాంటి తన తెల్ల ఎ/సి మారుతిని మాత్రం అతను విడిచి ఉండలేడు.

శశిశేఖర్‌స్వామి ఒకప్పుడు మధ్యతరహా కాంట్రాక్టరు. మానేరు నదిపై డ్యాం నిర్మాణ సమయంలో అతనికి కొంత వాటా లభించింది. ఆ వాటా అతని పాలిట లక్ష్మీకటాక్షమైంది. కళాశాల విద్య ప్రైవేటు పరమైన నేపథ్యంలో ఆ చోటా, ఈ చోటా దాని రంగు, రుచి, వాసన పసిగట్టి విద్యా వ్యాపారానికి శ్రీకారం చుట్టాడు. క్రమక్రమంగా విజయసోపానాల నధిరోహిస్తూ, వ్యాపారాన్ని మూడు పువ్వులారుకాయలుగా వృద్ధిలోకి తెచ్చాడు. కార్లు, బంగ్లాలు తనకో లెక్కలోనికి కావు. ఈ మధ్యనే దేవునిపై గాలి మళ్ళింది. మహాభక్తుడైనాడు. అందుకే ఈ మాల ధారణ.

❖ ❖ ❖

"అయ్యా... అవ్వా...
నువ్వెంత పన్జేసిపోతివే అయ్యా...
మమ్ముల నన్నాలం జేసిపోతివా అవ్వా..."

అదే గుట్ట దిగువ భాగాన ఒడ్డెర గూడెంలో ఓ ఇంటి ముందు జంట శవాలు నేలపై పడుకోబెట్టబడి ఉన్నాయి. రక్తసంబంధీకులు, బంధువులు, గూడెంలోని ఇతర జనం కలగలిసి గొంతులు పగిలేలా రోధిస్తున్నారు.

శవాల చెంత ఎండు పుల్లలు కాలిన పొగ పరిసరాలకు మృత్యువాసనలు వెదజల్లుతోంది. "ఒకరి అరుపులతో, పెడబొబ్బలతో మాకేంటి పని" అన్నట్లు ఆ శవాలు నిర్వికారంగా పడి ఉన్నాయి.

శవాల మీద పడి రోధిస్తున్న వారిలో ఆ శవాల తాలూకు కొడుకు, కోడలు, కూతురు ఉన్నారు. శవా

"మామా... మామా!" అంటూ పెద్దు పరుగున వచ్చి బండి గుజ్జుకు వ్రేలాడుతున్న నీళ్ళ సీసా మూత తీసి యెల్లయ్యకు అందించింది. రెండు గుక్కల నీళ్ళు మింగి కాస్త తెరిపిన పడ్డాడు.

"ఎందుకే మామా నీకు గీ కట్టం. గీ పడావు పనిని మేన్జేసుకోపోదుమా. అద్దంటే ఇనకుంట రావడ్తివి. దగ్గు సెగ్రవోను అది నిన్ను ఏదో గతి జెయ్యందే ఇడిసి పెట్టేటట్టు కనవడ్తలేపాయె" అన్నది పెద్దు బండి వెంబడి నడుస్తూనే.

"కట్టం జేసిన సేతులు గాదు బిడ్డా. ఎన్ని నెల్లైంది బండను ముట్టుకోక. పనే దొరుకుతలేపాయె. ఏదో రెండొద్దులు మీతోటి అట్ల మీద మీద మెదుల్దావంటే.. గీ దగ్గు కగ్గి దల్ల బండను ముట్టుకోక ముందే పానం దీసేటట్టుంది" అన్నాడు యెల్లయ్య ఆయాసపడుతూనే.

"ఇగ గోంత సేపైతే ఆడికి జేరుకుంటంగాని, కొద్దిగ గా గుంజ కొరిగి కూసుండు" అన్నది పెద్దు నీళ్ళ సీసను తిరిగి గుజ్జుకు తగిలిస్తూ.

బండ్లు ముందుకు సాగిపోతున్నయ్. రోడ్డు దిగి కెనాల్ బాట పట్టి కాస్త దూరం వెళ్ళగానే యెల్లయ్యకు వాగు మీద నిర్మించిన మాటు కన్పించింది. దాన్ని చూడగానే అతని మనస్సు చరిత్రను వెతుక్కొంటూ గతంలోకి వెళ్ళింది.

ఆ మాటును నరేష్‌రావు స్వామి తండ్రి నవనీత రావు పబ్లిక్ ప్రాపర్టీ అయిన వాగుపై నిర్మించి వందల ఎకరాల ఆయన సొంత ఎగువ భూములకు నీరు మళ్ళించి సేద్యం చేయించాడు.

మాటు నిర్మాణంలో ముఖ్య భూమికను పోషించిన తన కండలను పెట్టుబడిగా పెట్టి నవనీతరావు ఏళ్ళ తరబడి రాజనాలు పండించి కోట్లకు పడగెత్తాడు. ఒక రాష్ట్రానికి డ్యాం ఎంతటి ప్రయోజనకరమో, ఆ ఊరి వాగుపై నిర్మించిన ఆ మాటు ఆ భూకామందుకు అంతకు మించి ఉపయోగకరము.

మాటు నిర్మాణంలో ఒడ్డెర గూడెం పోషించిన పాత్ర కపిసేనకు తీసిపోనిది. స్త్రీ పురుష భేదం లేకుండా, సమయపాలన పట్టింపులు దృష్టిలోకి తీసుకోకుండా, సొంత పనిముట్లను, ఎడ్ల బండ్లను ఉపయోగించి కల్తీలేని శ్రమను బేషరతుగా దారపోశారు. మాటు నుండి పొలం వరకు తవ్వబడిన కాలువ శ్రామికులు నవనీతరావుకు ఔదార్యంతో పెట్టిన బిక్ష.

ఎస్సారెస్పి కాలువలు రావడానికి నాలుగు దశాబ్దాల క్రితం నుండే ఆ తరహా లాభాలు గడించాడు నవనీతరావు. వచ్చిం తర్వాత ఆయన లాభం ఇనుమడించింది. శ్రమ దోపిడి ద్వారా దొర పొందింది తరతరాలకు తరగని నికరాదాయం. కార్మికులకు మిగిలింది రోగాలు, రొష్టులు.

బుల్‌డోజర్లు, ప్రొక్లేయినర్లు వచ్చి తిష్ట వేయడంతో ఒడ్డెర గూడెంలోని కూలీలతో పాటు గన్నులు, గడ్డపారలు మూలనపడి చిలుమెక్కాయి.

కొన్నాళ్ళు గూడెం ప్రజలు చేలల్లో, పొలాల్లో కూలి నాలి చేసుకు బ్రతికారు. ఇప్పుడు వానలు లేక అదీ దూరమైంది. కేబుల్స్, నీళ్ళ పైపులు వేయడానికి కొందరు పట్టణాలకు వలస వెళ్ళారు. ఆ తెగింపు చొరవ లేనివారికి పూట గడవడమే గగనకుసుమమైంది.

పారిశ్రామికీకరణ ఇనుప పాదాల కింద పెండ పురుగులు నలిగిపోయాయి. పరుల రక్తం పీల్చే దోమ

## జీవితం సమాధై పోతోంది!

ముళ్ళ పొదల్లో చిక్కుకున్న గువ్వపిల్లలా
మనిషి గిలగిలా తన్నుకుంటోంటే,
కాలం అంకెల మధ్య తచ్చాడుతోంది

గాయం చేసిన కాలానికి
ఒళ్ళంతా రక్తచందనమే!
ఊరంతా అర్చనలే!
మనిషి కేలండర్ కాయితంలా
రెపరెపలాడుతోంటే,
మనిషికీ మనిషికీ మధ్య
నిటారుగా లేచిన అడ్డుగోడలు మాత్రం
నిశ్చలంగా, నిర్భయంగా నుంచున్నాయి
గడియారంలో కదలే ముళ్ళకి మల్లే
మనిషి ముఖమ్మీద కదలాడే కళ్ళు!
కాళ్ళేతులు పెండ్యులంలా ఆడుతోన్నా
గుండె గడియారంలా కొట్టుకొంటున్నా
జీవితం సమాధైపోతోంది
తాను నిల్చున్నచోటే!

-గన్ను కృష్ణమూర్తి

లు మాత్రం బలిసిపోయాయి.

ఒడ్డెర గూడెంలో ఒకప్పుడు నూటికిపైగా జనాభా ఉండేది. కరువు రక్కసి కోరల్లో చిక్కుకుని, రోడపీడితులై వైద్యం చేయించుకునే తాహతు లేక ఈ ఐదారేళ్ళలో ముప్పాతిక దాకా యముని ఆజ్ఞ ప్రకారం సమాధుల్లోకి తరలి వెళ్ళారు.

ఈ గూడేనికి తనే పెద్ద దిక్కు. ఒ(రైపై మాటు నిర్మించడంలో తన దండునంతా కదిలించి సుగ్రీవ పాత్ర పోషించాడు.

తన కుటుంబం దిక్కుతోచక అయోమయ ప్రవాహంలో పడి కొట్టుకుపోతున్న ఆపత్సమయంలో, ఎడారిలో ఒయాసిస్సులా, ఆ ఊరిలోని ఒక బక్కపల్చటి రైతు, కాలువ కింద ఉన్న తన ఎకరా బీడు భూమిలో, కొత్తగా పొలం సేద్యం చేయడానికి అందులోని బండ రాళ్ళను తొలగించే నిమిత్తమై, రాజయ్యను పిలిచి పని అప్పగించాడు.

వారి సుదీర్ఘ నిరీక్షణ ఫలించడంతో, చేజిక్కిన పనిని జారవిడుచుకోగూడదనే ఉద్దేశ్యంతో, పరుగు పరుగున అక్కడికి బయలుదేరి వెళ్తున్నారు. తీరా అక్కడికి చేరుకుని జరుగుతున్న తంతును చూసి నిర్ఘాంత పోయారు. అయోమయంలో పడిపోయారు. తమ కళ్లను తామే నమ్మలేక శిలాప్రతిమల్లా కొయ్యబారిపోయారు.

ఆ బక్కరైతు పొలంలో ఒక భూతం లాంటి ప్రొక్లెయినర్ వాళ్ళకంటే ముందుగానే అక్కడికి చేరుకొని పనిలోకి దిగిపోయింది.

సరిగ్గా అప్పుడే ఒక క్వాలిస్ వేగంగా అటు దూసుకొచ్చి ఆ ముగ్గుర్ని ధూళితో కప్పివేసింది. ముక్కులకు, మూతులకు గుడ్డలు అడ్డం పెట్టుకొని దుమ్ము కరిగిపోయే వరకు ఆగి అందులో నుండి దిగిన ఆకారాన్ని చూసి అప్రయత్నంగా పక్కకు తప్పుకున్నారు. మూడు జతల చేతులు ఒకేసారి వందన భంగిమలోనికి వచ్చి, "దండాలు దొరా!" అన్నారు.

"సామి సెరనం" అంటూ స్పందించింది ఆ ఆకారం. దాని నామధేయం నరేశ్‌రావు స్వామి.

యెల్లయ్య, రాజయ్య, పెద్దు అక్కడ జరుగుతుందేమిటో ఇంతక్రితమే చూశారు. జరుగబోయే దేమిటో అర్థమైంది. జరిగిందేమిటో ఊహించే ప్రయత్నంలో ఉండగానే..

"గా పటేలు తన పొలంలో బండలు తీయించడానికి నా తోని మాట్లాడిండు. అడ్వాన్సు కూడా ఇచ్చిండు. నా పొలం పక్కకే కదా అని ఈ పనికి నేనే ఒప్పుకున్న. మీ విషయమంతా చెప్పిండు నాకు. కాని ఒకే రోజులో పని పూర్తయితదని చెప్పడంతో సరే అన్నాడు. అందుకే పొద్దున ఆరింటికే బండి పంపించిన" అంటూ వివరిస్తూ మీరిక వెళ్ళిపోవచ్చు అన్నట్లు అక్కన్నించి కదిలాడు నరేశ్‌రావు స్వామి.

యెల్లయ్య కడుపులోని అంబలి ఉప్పెనలా పొంగి పేగులు గుర్రుమని ఘోషించాయి. రాజయ్య కళ్ళల్లో ఎర్రటి జీర భగ్గుమంది. పెద్దు రెప్పలు కన్నీటి ఉప్పెనను అడ్డుకోలేకపోతున్నాయి.

నరేశ్‌రావు స్వామి ఒడిగట్టిన నైచ్యానికి వాళ్ళ మనసులు మూగగా రోదించాయి. శ్రామికులకు పుట్టి, శ్రామికులుగా బతికి, శ్రామికులుగానే తనువు చాలించే దరిద్ర నారాయణులు వాళ్ళు. శ్రమయే వారి జీవన వేదం. వాళ్ళ శ్రమలో స్వార్థం లేదు. పశువుకు పక్షికి దగ్గరగా ఉంటుంది వాళ్ళ జీవన సరళి. రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు వాళ్ళవి. వాళ్ళ నోటి దగ్గర అంబలి గిన్నెను లాక్కొని రేపటి కొరకు నిలువ చేసుకొనే అభద్రతా భావిలా కనిపించాడు నరేశ్‌రావు స్వామి.

యెల్లయ్య బండిలో ఒరిగిపోయాడు స్తబ్దుగా. అతని మనసు పొరలను నిస్సత్తువ దట్టంగా ఆవహిస్తోంది. అంతరంగంలో ఆలోచనా తరంగాలు ఎగిసెగిసి పడుతున్నాయి. అంతలోనే అధఃపాతాళానికి కూరుకుపోతున్నాయి. మనస్సు మెలమెల్లగా సుషుప్తావస్థలోకి జారుకుంటోంది.

బండి ఎక్కడి నుండి బయలుదేరిందో అక్కడికే తిరిగి వెళ్తోంది. తను వెల్లకిలా పడిపోయిన ఆ బండి ఎప్పుడు ఇల్లు చేరిందో తెలుసుకోడానికి అతను ఈ లోకంలో లేడు.

పెద్దు ఇంట్లోకి వెళ్ళేసరికి పోషవ్వ మంచం వద్ద ఉంచిన అంబలి గిన్నె చెక్కుచెదరకుండా అలాగే దర్శనమిచ్చింది. అనుమానంతో అత్తను గమనించే సరికి ఆమె శవమై కట్టె సరుసుకపోయి ఉంది.

రాజయ్య తన హృదయంలో పొంగిన అగ్ని పర్వతాన్ని అణుచుకొంటూ, ఇల్లు చేరి, విషయాన్ని గ్రహించి స్థాణువులా కుప్పకూలిపోయాడు.

అప్పుడు మొదలైన ఆ ఇంటిలోని శోకాలు బంధువుల రాకతో వాల్యూమ్ పెరుగుతూ తెల్లవార్లూ పరిసరాలను కర్ణకఠోరం చేస్తున్నాయి. కాని గుట్టపై గుడిలో భజన చేస్తున్న స్వాముల హృదయాలను మాత్రం కరిగించలేకపోతున్నాయి.

■